

# మహానగరి

గ్రేటర్ హైదరాబాద్

GREATER HYDERABAD

## కొందుర్గు పోలీస్ స్టేషన్ తనిఖీ

**ప్రజాపక్షం/కొందుర్గు:** కొందుర్గు పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం షాద్‌నగర్ ఏసీపి రంగస్వామి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. పెండిగ్ కేసులు లేకుండా చూసుకోవాలని, పెట్రోలింగ్ సిబ్బంది డయల్ 100కు కాల్స్ వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే హాజరుకావాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య, స్థానిక ఎస్సైలు రవీందర్ నాయక్, బాలస్వామి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.





## 21న ఎఐవైఎం జాతీయ సదస్సు



**ప్రజాపక్షం/ ఖైరతాబాద్ :** యాదవుల మధ్య ఐక్యత, పలు అంశాలపై అవగాహన తెచ్చేందుకు ఆలిండియా యాదవ మహాసభ జాతీయ సదస్సు (ఎఐవైఎం) ఏప్రిల్ 21న నిర్వహించనున్నట్టు మహాసభ జాతీయ అధ్యక్షులు కె.సెల్వం యాదవ్ తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ జాతీయ సదస్సు తరహాలో హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మరో సమావేశం జూన్‌లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే ఆసక్తి ఉన్న యాదవులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వెనుకబడిన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులకు సాయం చేస్తామని తెలిపారు. యాదవ యువతకు ఇంగ్లిష్ స్కిల్స్, స్టార్టప్‌ల అభివృద్ధికి ఆర్థిక సాయం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మేకల లలిత తదితర నేతలు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గండిపేట:** రాజేంద్రనగర్ లోని జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాల వాల్పోస్టర్ ను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ పట్టణంలోని డా. బాబు జాగ్జీవన్‌రామ్ ,డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగాలారం శ్రీనివాస్‌లతో కలిసి తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ఆవిష్కరించారు.ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ ,వర్రి లలిత్ తులసిరామ్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్‌కుమార్,పంభాల రాజు,రగడం పల్లి శ్రావణ్,జాన్ పాల్,గడ్డం సామెల్,ఆదిరాల రవి,జోగి శ్రీనివాస్,ఎడ్లకాడి చంద్ర శేఖర్, అసునూరి బాబురావు,బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వ గూడెం జనార్దన్, గౌతమ్, గుంటి రమేష్, నర్సింగ్ రావు, పలుగు చెరువు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం/ఎల్బీనగర్ః** కాలనీలకు డ్రైనేజీ సమస్యలు లేకుండా, పూర్తి స్థాయిలో భూగర్భ డ్రైనేజీ పనులు పరిష్కారం చేస్తామని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని రెడియో కాలనీ, చింతల కుంట హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్ యుజీడి నిధులు 18. 80 లక్షల పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తామని, త్వరలోనే డ్రైనేజీ సమస్యలు పరిష్కరించే విధంగా పనులు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, రెడియో కాలనీ అధ్యక్షులు కటకం వెంకటేష్, కార్యదర్శి కోటేశ్వర్ రావు, శక్తి నగర్ కాలనీ అధ్యక్షులు అబ్బగోని అజయ్ యాదవ్, మహిళా అధ్యక్షులు ఎల్. సునంద, ప్రేమ్‌కుమార్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## నాగోల్‌లో హెచ్‌డిఎఫ్‌సి శాఖ ప్రారంభం



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ః** వినియోగదారులకు అందుభాటులోకి తెచ్చి, తన సేవలను నగరంలో మరింత విస్తరింప చేస్తున్న హెచ్‌డిఎఫ్‌సి భ్యాంకు సేవలు అభినందనీయం అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగోల్ రాక్‌టౌన్‌లో ఏర్పాటు చేసిన నూతన శాఖను భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా ప్రారంభించారు. యువజన కాంగ్రెస్ నాయకులు గట్ల రవీంద్ర, రమేష్ పాల్గొన్నారు.

## 21 నుండి కార్మికసంఘం మహాసభలు

**ప్రజాపక్షం/సరూర్‌నగర్ః** శంషాబాద్‌లో ఏప్రిల్ 21,22వ తేదీలలో జరిగే తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రధం చేయాలని ఏఐటియూసి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాజు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న గుత్తేదారుల మీద బహుళ అంతస్తుల నిర్మాణ బడ కంపునీల యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గిరిజన ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని గోర్‌బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్లో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మా ణం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గిరిజన ప్రజలు రుణపడి ఉంటారని గిరిజన రాష్ట్ర నాయకులు రఘునాయక్, గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ట్రైకా చైర్మెన్ బెల్లయ్య నాయక్ చిత్ర పటాలకు గిరిజన నాయకులు పాలాభిషేకం చేశారు. శక్రు నాయక్, బాలు నాయక్, మోహన్ నాయక్, వేణునాయక్,ప్రేమ్‌నాయక్,గణేష్‌నాయక్, సమన్‌నాయక్,సంతోష్ నాయక్,శంకర్‌నాయక్,వినోద్‌నాయక్, సూర్యనాయక్, మల్లేష్‌నాయక్ ఉన్నారు.

## సహకార బ్యాంక్‌తో ఎంతో మేలు

**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** రైతు సేవా సహకార బ్యాంక్ తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అధ్యక్షతన 52వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏ ఒక్క రైతు కూడా రుణమాఫీ చేసింది లేదని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్క రైతునికి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. వైస్ చైర్‌పర్సన్ కొత్త రామ్ రెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు..

## రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలోని సుమారు 15 లక్షల పాఠశాలల్లో 26 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారని, వేలాది కాలేజీల్లో కూడా లక్షలాది మంది విద్యార్థులుకాలేజీ విద్యను అభ్యసిస్తున్నారని, వీరందరికీ రహదారి భద్రత విషయమై అవగాహన తప్పనిసరి అవసరమని మాజీ ఐఎఎస్, సర్వేజనా ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి అన్నారు. రోడ్ ట్రాఫిక్ రెగ్యులేషన్స్‌పై భారతప్రభుత్వ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హై వేస్ శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో శుక్రవారం జరిగిన సమావేశంలోఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. గుజరాత్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, మహారాష్ట్రలోని ఆయా రోడ్డు రవాణా సంస్థల్లోని ఉన్నతాధికారులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు,పోలీస్‌శాఖ ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న అధికారులకు గత నాలు గు రోజులుగా ట్రాఫిక్ రెగ్యులేషన్స్‌పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణాలు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్‌తో పాటుగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, తొందరగా వెళ్లాలని రెడ్ సిగ్నల్స్‌ను అతిక్రమించడం, రాంగ్ రూట్‌లో వెళ్లడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడంతో పాటుగా ర్యాష్ డ్రైవింగ్ కూడా కారణాలన్నారు. మనదేశంలో రోడ్డు ప్రమాదాలతో ఏటాఒక లక్ష 40వేలమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలతో మనుషులు చనిపోకూడదని, ఒక్క క్షణంలోనేకుటుంబాలను చిన్నాభిన్నం చేసే ఈ ప్రమాదాలు కేవలం మనుషుల నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.

**ప్రపంచంలోనే భారతదేశం రెండో అతిపెద్ద రహదారులున్న దేశం..**

ప్రపంచంలోనే భారతదేశం రెండో అతిపెద్ద రహదారులున్న దేశమని, 67 లక్షల కిలోమీటర్ల రోడ్ నెట్ వర్క్ కలిగి ఉండి, 26 కోట్ల ద్విచక్ర వాహనాలు, ఐదు కోట్ల నాలుగు చక్రాల వాహనాలు తిరుగుతున్నాయన్నారు. ప్రపంచంలోని మొత్తం వాహనాల సంఖ్యలో ఇండియాలోనివాహనాల సంఖ్య ఒక్క శాతం అయినప్పటికీ ప్రమాదాల్లో మాత్రం 11శాతం ఉందన్నారు. భారతదేశంలో ప్రతిరోజూ సుమారు1400రోడ్డు ప్రమాదాల్లో 474 మంది చనిపోతున్నారని, గంటకు 55 ప్రమాదాలు జరుగుతుంటే 20 మంది చనిపోతున్నారన్నారు. మనుషులు తమ కుటుంబాలకు దూరం కాకూడనే లక్ష్యంతో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎ. గురువారెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షతన సర్వేజనా ఫౌండేషన్ ఏర్పాటు చేశామని, గూగుల్ ప్లే స్టోర్‌లోని 'స్టాప్ రోడ్ ఆక్సిడెంట్స్ యాప్'ను డౌన్ లోడ్ చేసుకుంటేభద్రతకుసంబంధించి 24 ప్రశ్నలు ఉంటాయని, సరియైన సమాధానాలు రాసిన వారికి ప్రతి నెల ఒక లక్ష రూపాయల నగదు బహుమతిని అందిస్తున్నామని డాక్టర్ జనార్దన్‌రెడ్డి వెల్లడించారు. రోడ్డు భద్రతలను పాటించే విషయంలోఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇం డియాలో గతంలోఎంతోమంది అధికారులకు ఎన్నో శిక్ష ణా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, ఈసారి స్కూల్, కాలేజ్ విద్యార్థులకు ఏప్రిల్ 19న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియా ఆధ్వర్యంలోకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్‌రావు తెలిపారు.సర్వేజనా ఫౌండేషన్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ సిద్ధార్థ్, సిఓఓ ప్రవీణ్, సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డాక్టర్ బి. వెంకట్ రెడ్డి, భారతరవాణా మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి అరవేంద్ర కుమార భాస్కర్, సి.హెచ్. తిలక్ పాల్గొన్నారు.

## 2న చలో ఢిల్లీకి తరలిరండి



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో ఆమోదించాలని కోరుతూ ఏప్రిల్ 2న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి డాక్టర్ డి.రమ పిలుపునిచ్చారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు వేలాది మంది బిసి ఉద్యోగులు ప్రత్యేక రైలులో తరలిరావాలని వారు కోరారు. శుక్రవారం నగరంలోని ఎర్రమంజిల్‌లో ఆయనతోపాటు పలువురు నేతలు చలో ఢిల్లీ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. క్రీమీలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశాఖ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వారాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆర్.జ్ఞానేశ్వర్, జగన్ బిసి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విక్రమ్, మహిళా బిసి ఉద్యోగుల సంఘః ప్రధానకార్యదర్శి మంజులత కోశాధికారి అనురాద తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు ముంచిన కొండపల్లి డెయిరీపై విచారించాలి


**రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుల వేడుకోలు**





**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** పెట్టుబడి పేరిట దాదాపు రూ. 15 కోట్ల వరకు వసూలు చేసి, మోసం చేసిన కొండపల్లి డెయిరీఫార్మ్ డైరెక్టర్లపై సమగ్రవిచారణ చేపట్టి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు న్యాయ సలహాదారులు మధు, కొత్త వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌మండలం, అజీజ్‌నగర్ గ్రామం, నాగిరెడ్డిగూడెందగ్గరకొండపల్లి డెయిరీ ఫార్మ్‌ను వేముల సుబ్బారావు, అతని భార్య వేముల కుమారి, కుమారుడు వేముల వర్షిత్‌లు నిర్వహిస్తూ, దానికి డైరెక్టర్లుగా వ్యవహరించారు. విస్తరణకు మరికొన్ని గేదేలు కావాలని, ఇందుకు పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామని వీరు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పెట్టుబడి పెట్టగా వచ్చిన లాభాల్లో నెల నెల కొంత నగదు అందజేస్తామని చెప్పారు. ఇది నమ్మి తమతోపాటు 20 మంది బాధితులు గత ఏడాది సెప్టెంబర్‌లో రూ.15 కోట్ల వరకు మధ్యవర్తిగా ఉన్న కె.రెడ్డప్ప ద్వారా ఫార్మ్‌లో వేర్వేరుగా పెట్టుబడి పెట్టామని వివరించారు. గత రెండు నెలలుగా లాభాల్లో వచ్చిన కొంత డబ్బును తమకివ్వకుండా ఏదో సాకులు చెప్తూ దాటవేశారని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత ఒక బాధితుడు డెయిరీ ఫార్మ్ కెళ్లి చూడగా ఉన్న 500 బర్రెలు కనిపించకుండాపోవడంతో అనుమానం వచ్చిందన్నారు. వెంటనే వారికి ఫోన్ చేయగా, స్విచ్ఛాప్ వచ్చిందన్నారు. వెంటనే మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో వేముల సుబ్బారావు, వేముల కుమారి, వేముల వర్షిత్, కె.రెడ్డప్పపై ఫిర్యాదు చేశామని తెలిపారు.. ఈ మేరకుప్రభుత్వం జోక్యం చేసుకొని, నిందితులపై చర్యలు తీసుకొని, తమ డబ్బులను అప్పగించాల్సిందిగా వారు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలకు కొండంత అండ



**ప్రజాపక్షం/షాద్‌నగర్/కొందుర్గు:** తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కొండంత అండగా ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మీ , షాదిముభారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట్, కొందుర్గు, జిల్లేడ్‌చౌదరిగూడ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు 24లక్షల 5వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అలాగే కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ పథకాలకు సంబంధించి కొత్తూరు మండలానికి చెందిన 28మంది లబ్ధిదారులకు, కొందుర్గు మండలానికి చెందిన 53 మందికి, జిల్లేడ్‌చౌదరిగూడ మండలానికి చెందిన 42 మందికి, కేశంపేట మండలానికి చెందిన 79 మందికి, నందిగామ మండలానికి చెందిన 16మందికి, నియోజకవర్గంలో మొత్తం 218 మంది లబ్ధిదారులకు 2కోట్ల 18లక్షల 10వేల 116 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గంలోని లబ్ధిదారులందరూ చెక్కులను తీసుకునేందుకు రావడంతో క్యాంపు కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం లబ్ధిదారులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జంగా నరసింహా యాదవ్, చలివేంద్రపల్లి రాజు, హరినాథ్‌రెడ్డి, చెన్నయ్య, సుదర్శన్ గౌడ్, కె రాములు గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రకాంత్, కావలి యాదయ్య, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, సీతారాం, అశోక్, జాంగరి రవి, సుదర్శన్, చిల్కమర్రి నర్సింహులు, విక్రమ్ కుమార్, రాజు. చేవెళ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం అభివృద్ధికి రూ.16.12కోట్లు



**ప్రజాపక్షం/ఎల్బీనగర్ః** హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో అభివృద్ధి పనులకు 16.12 కోట్లు నిధులు మంజూరు అయినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్, ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస పార్టీ ఇంచార్జీ మధుయాష్కీ గౌడ్ సహకారంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. 12 కోట్ల 50లక్షలతో ఎపిఎస్ఇబి కాలనీ నుండి బైరాబుల్‌గూడా చెరువు వరకు వరద నీటి కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు ఆయినట్టుగా తెలిపారు. శ్రీరమణ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి 89లక్షల 37వేలు, ఆర్‌కెఆర్ ఎంక్లేవ్‌లో బీటీ రోడ్ మరమ్మత్తులకై 15 లక్షల భీమా నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్, నిర్మాణానికి 30లక్షల అగ్రికల్చర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణాలకు 81 లక్ష 50వేలు విజయదుర్గా కాలనీ సిసి రోడ్డు నిర్మాణానికి 35లక్షలు శివసాయినగర్ సిసి రోడ్డు నిర్మాణానికి 35లక్షలు దాతునగర్ రోడ్ నెంబర్ 1 వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 3 శ్రీరామ అయోధ్య కాలనీ శ్రీరమణ కాలనీ ఫేస్1లలో రోడ్ల నిర్మాణానికి 86లక్షల 75వేలు రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.

## దూబే కాలనీలో రోడ్డు సమస్యలు పరిష్కరించండి



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి లోని దూబేకాలనీలోని 10 మీటర్ల నోడ్డును లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డుకు అనుసంధానం చేసి దూబే కాలనీ వాసుల రోడ్డు సమస్యను పరిష్కారించాలని దూబే కాలనీ హైడ్రా కమీషనర్ రంగనాథన్‌నుసికింద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలోకలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దూబే కాలనీలో 10మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని రోడ్డు రద్దీగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బదులు పడుతున్నారని, రైల్వే స్టేషన్ రోడ్డుకు కాలనీ రోడ్డును అనుసంధానం చేస్తే ప్రయాణికులకు సాఫీగా ప్రయాణం చేసే వీలు కలుగుతుందని కొరారు. హైడ్రా కమీషనర్ రంగనాథన్ సానుకులంగా స్పందించి త్వరలోని రోడ్డును పరిశీలించి సమస్యల పరిష్కారినికి కృషి చేస్తానాని హామీ ఇచ్చారని కాలనీ వాసులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి కృషి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**ప్రజాపక్షం/షాబాద్ :** మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.శుక్రవారం షాబాద్ మండల పరిషత్ కార్యాయలంలో షాధీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ , సిఎం రీలీఫ్ ఫండ్ సహాయక చెక్కులను మండల నాయకులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులు రూ. 35 లక్షలు, సిఎం రీలీఫ్ ఫండ్ చెక్కులు రూ. 18 లక్షల 43 వేల రూపాయలు అందజేసిన్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం త్వరలోనే నిధులు మంజూరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అన్వర్, డిప్యూటి తహాశీల్దార్ మధు, గుడి మల్కాపూర్ మార్కెట్ వైజ్ చైర్మెన్ కావలి చంద్రశేఖర్, సర్దార్‌నగర్ మార్కెట్ చైర్మెన్ పీసరి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తమ్మళి రవీందర్, కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, చెందిప్ప జంగయ్య, నాయకులు అంజనేయులు, శేఖర్, బొకుల లింగం, శ్రీనివాస్ గౌడ్, మల్లిఖార్జున్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## రైతు సహకార సంఘం దివాళా తీసేలా చేయొద్దు

**చైర్మన్, పాలకవర్గం తీరుపై రైతుల మండిపాటు**



**ప్రజాపక్షం/అబ్దులాపూర్‌మెట్ః** బాటసింగారం రైతు సేవా సహకార సం ఘంలో అవకతవకలకు పాల్పడ్డారని తొలగించిన సిబ్బందిని మళ్లీ విధుల్లోకి తీసుకోవడంపై చైర్మన్, పాలకవర్గాన్ని రైతు నాయకులు నిలదీశారు. అబ్దులాపూర్‌మెట్‌లోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ భరత్ అధ్యక్షతన 56వ మహాజన సభ సమావేశం శుక్ర వారం జరిగింది. సమావేశంలో రైతులు మాట్లాడారు. గతంలో సంఘంలో విధులు నిర్వర్తిస్తు తప్పులకు పాల్పడ్డ సిబ్బందిని తీసేసినా తిరిగి విధుల్లోకి తీసుకోడమే గాక అవే బాధ్యతలు అప్పగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల అభివృద్ధికి పనిచేయాల్సిన పాలకవర్గం తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే సహకార సంఘం దివాళా తీసే అవకాశం ఉందని, అలా చేయొద్దని అన్నారు. సకాలంలో రుణాలు ఇవ్వకుండా రైతులను తిప్పుతున్నారన్నారు. సహకార సంఘం డైరెక్టర్ కోత్తపల్లి జేపాల్‌రెడ్డి మాట్లాడారు. తన పదవి కాలం మొత్తం సంఘంలో జరుగుతున్న అక్రమాలపై రైతుల పక్షాన పోరాడడమే సరిపోయిందన్నారు. గత చైర్మన్ తన అనుచరవర్గానికి, రైతులకు ఇవ్వవల సిన రుణాలను తప్పడు పత్రాలతో తీసుకుంటే సిబ్బంది సహకరించా రన్నారు. సిబ్బంది సైతం చైర్మన్ అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల బాకీలు సిబ్బంది తప్పిదం వల్లే వసూలు కావడం లేదన్నారు. సంఘాన్ని కాపాడుకోవడం కోసం, చైర్మన్ పదవి నుండి దించడం కోసం న్యాయ స్థానాలను ఆశ్రయించినట్టు గుర్తు చేశారు. ఇప్పటికైనా సంఘంలో పని చేసే సిబ్బంది తప్పు చేయకుండా ఉండాలని సూచించారు. చేస్తే మాత్రం చర్యలు ఖాయమని హెచ్చరించారు. నిజమైన రైతులకు రుణాలివ్వాలన్నారు. బంధువులకు, అనుచరులకు ఇవ్వొద్దని కోరారు. చైర్మ న్ పదవి శాశ్వ తం కాదని, అధికారులు తప్పు చేస్తే వారే బలవుతారన్నారు. గుర్తెరిగి నడుచు కోవాలన్నారు. ఇదిలా ఉండగా మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తు తప్పు చేసిన వ్యక్తిని విధుల నుండి తొలగిస్తే, మళ్లీ తీసుకోవడం ఏమిటని మాజీ ఎంపిటిసి పాపాయగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలక వర్గం తీరు మారకపోతే భవిష్యత్తులో రైతులు బుద్ధి చెబుతారన్నారు. చైర్మన్ భరత్ మాట్లాడుతూ గత చైర్మన్ చేసిన తప్పులు చేయకుండా జాగ్రత్తగా ఉంటున్నా మన్నారు. తప్పు చేశాం.. మళ్లీ చేయబోమని హామీ ఇస్తేనే తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామన్నారు. మాజీ ఎంపిటిసి చేగురి వేంకటేశ్ యాదవ్, డైరక్టర్లు గంట శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు, నాయకులు పాల్గోన్నారు.

## శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శం

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శమని విశ్వహిందూ పరిషత్ నేత బండారు రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప దేవాలయ ఆవరణలో హిందూ వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్ ఆధ్వర్యంలో శ్రీరామ శోభయాత్ర పోస్టర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య విడుదల చేశారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ పాలనను అందించి, రామరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యుగపురుషుడు శ్రీరామచంద్రుడన్నారు. తరలిరావాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య కోరారు.అగ్గనూరు విశ్వం, వెంకటేష్, శేఖర్ గౌడ్, మఠం రాచయ్య, మల్చాలం మురళీ, హరిభూషణ్, మహేశ్, శ్రీశైలం, శ్రవణ్, సాయి గౌడ్, శివ, ఎం మధు, శ్రీనాథ్, కిరణ్ గౌడ్, అజయ్, బాల్‌రాజ్, తిరుపతి రెడ్డి, రఘునాయక్, విశ్వం, బస్వం తదితులు పాల్గొన్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా మహబూబ్ అలీఖన్ నవాబ్ ఏర్పాటు చేసిన ఈ విఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఖర్జుర తినిపించి ఈ రోజు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి ముస్లిం హాజీమీయ, అప్పు, ముస్లిం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని ఎస్ఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇసిఐఎల్ సాయిసుధీర్ డిగ్రీ, పిజి కాలేజ్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాలపై కుషాయిగూడ పోలీస్ సిబ్బంది, యాంటీ డ్రగ్‌సోల్జర్స్ వారు సంయుక్త ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య



సమస్యలు, మానసిక ప్రభావాలు,సైబర్ నేరాల బారిన పడితే వచ్చే ఆర్థిక సమస్యలు, చట్టపరమైన పరిణామాలు , వాటి ప్రభావాలు, నివారణ చర్యల గూర్చి వివరించారు. విద్యార్థులు చురుగ్గా పాల్గొని తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ రాజు, యాంటీ నార్కోటిక్స్ సోల్జర్స్ సురేష్, మోహన్, ముక్కంటి శ్రీశైలం,కాలేజ్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీలను దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి సిహెచ్ ప్రణీత్‌కుమార్ సమక్షంలో ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. 4 నెలలకు గాను 7 లక్షల 19 వేల 955 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు.ఇందులో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సంకూరి శ్రీనివాస్ గౌడ్,కార్యనిర్వహణాధికారి ఎం వీరేశం, తాళ్ల వెంకటేష్‌గౌడ్,ప్రేమ్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రఘుపతిగౌడ్, ఆర్‌కె లక్ష్మినారాయణ, అమరచారి, ఉమా సేవకురాలు, మహిళా సభ్యులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** వేసవిలో దాహార్తిని తీర్చేదుంకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ముఖ్య అతిథులుగా విచ్చేసిన కె రమేష్‌యాదవ్,ఏ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. శనివారం సైనిక్ పూరి చౌరస్తాలో శ్రీగంగా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బీర్రు



మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ట్రస్టు ఆధ్వర్యంలో అనేక అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మరిన్ని సేవా కార్యక్రమా లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిఎల్ నారాయణరెడ్డి,ప్రభులింగం,ప్రముఖ సంఘ సేవకులు షేర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆఖరి శుక్రవారం ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ముస్లీం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ఆఖరి శుక్రవారం రోజు డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అణుపురం కాలనీలో జామీ మసీద్ ఈ మహమ్మద్ మసీద్‌లో ఇఫ్తార్ విందు రియాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ముస్లీం సోదరులు ఉపవాస దీక్షలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైమిత్ అమిత్ పాషా, జమీల్‌ఖాన్, మహమ్మద్ ఇక్బాల్‌హిమామ్, నజీముద్దీన్, మోసిన్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ వరం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** పేదరికంతో మగ్గుతూ చికిత్సలకు నోచుకోలేని వారికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం ఓ వరంలాంటిదని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. భరత్‌నగర్‌లో ఉండే బలరాం గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ



పడుతూ వైద్యులను సంప్రదించగా శస్త్ర చికిత్సలు అవసరం అని చెప్పా రు. దీంతో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా సాయానికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.20500 చెక్కును కార్పొరేటర్ అందచేసారు.



## భగత్‌సింగ్‌నగర్‌లో అభివృద్ధి పనులు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాప్యం లేకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. మల్కాజిగిరి డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్ రూ.23 లక్షల వ్యయంతో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్‌నగర్‌లో పార్కు, బస్తీ దవాఖానా ఏర్పాటు, భూగర్భ డ్రైనేజి పైపు వ్యవస్థ, చైన్ లింక్ మెష్, కమ్యూనిటీ హాల్, కల్వర్టులు, వీధి దీపాలు తదితర పనులు పూర్తయ్యాయని, మరేదైనా అవసరం ఉన్న పనులు తెలియచేయాలన్నారు. జిహెచ్ఎంసి డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, సంతోష్, శ్రీదేవి, మురళి, నందు, మాధవ్, వినోద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 68 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూములు

# రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం

నష్టపోయిన కొనుగోలుదారులు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** కబ్జాలో ఉన్న 68 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూములను ఎట్టకేలకు మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకొన్నారు. జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ మండల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొన్న సీలింగ్ భూములు మరోసారి దురాక్రమణకు గురి కాకుండా భూమి ప్రహరీ చుట్టూ ప్రభుత్వ భూములని సర్వే నంబర్లతో సహా వివరాలను పేర్కొంటూ కబ్జాకు పాల్పడితే చట్ట రీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్న హెచ్చరికల బోర్డులను సైతం ఏర్పాటు చేసారు. వివరాల్లోకి వెళితే, ఘట్‌కేసర్ మండలం కొండాపూర్‌లోని సర్వే నంబర్ 153, 154, 155, 210, 218, 219లకు చెందిన 68.37 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని సీలింగ్ పట్టాదారులు 25 సంవత్సరాల క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనధికారికంగా విక్రయించారు. కొనుగోలుదార్లు ఆ భూమిలో చేసి నందీశ్వర హౌసింగ్ సొసైటీ పేరిట 1300 ప్లాట్లుగా మార్చి అమ్మటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సహా పలువురు ఈ ప్లాట్లను కొనుగోలు చేసారు. వీటన్నింటికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికార్ల సాయంతో కొనుగోలు దార్లు రిజిస్ట్రేషన్ సైతం చేయించారు. రాను రాను ఆ భూముల విలువ కోట్ల రూపాయలకు పడగలెత్తుతుండటంతో సీలింగ్ పట్టాదార్లు రెవెన్యూ అధికార్ల నుండి తీసుకొన్న పాస్‌బుక్‌లు తీసుకొని భూములపై తమదే అధికారం ఉందని, ప్లాట్లను కొనుగోలు చేసామంటూ వచ్చి ఇళ్లు కట్టుకొనేందుకు వచ్చిన వారిని అడ్డుకొన్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా కల్సి తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకొని తామంతా చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో లక్షల రూపాయలిచ్చి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ సైతం చేయించుకొన్నామని, వీటిని తమకే చెందేలా చూడాలంటూ రెవెన్యూ అధికార్లకు వినతిపత్రాలు ఇచ్చి ఎల్‌ఆర్ఎస్ కోసం సైతం ధరఖాస్తులు చేసుకొన్నారు. మండల రెవెన్యూ స్థాయిలో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లటంతో సీలింగ్ భూముల క్రయ విక్రయాలు చెల్లవన్న ప్రభుత్వ నిబంధనల మేరకు సీలింగ్ భూములను స్వాధీనం చేసుకోవాల్సిందే అన్న ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ మండల రెవెన్యూ అధికారులు 68.37 ఎకరాల సీలింగ్ భూములను స్వాధీనం చేసుకొని మరోసారి కబ్జా కాకుండా సర్వే నంబర్లతో సహా ప్రభుత్వ భూములని పేర్కొంటూ హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేసారు.




## అక్రమ నిర్మాణాలపై చర్యలకు వినతి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ళ పరిధిలో అనుమతు లు లేకుండ ప్రభుత్వ, ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు చేపట్టారని, వీటివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండ రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. సర్కిల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను, సర్కిల్ అధికారుల అనుమతి ప్రకారం రెండంతస్తులు కాకుండ ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారన్నారు. కొంత మంది రోడ్డు పైకి, గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్స్‌లు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇటువంటి నిర్మాణాలు, రాజకీయ ప్రజా ప్రతినిధుల అండతో చాల వెలిశాయన్నారు. ప్రస్తుతం అదే కొనసాగుతుందని వెంటనే అరికట్టాలన్నారు. నిత్యం సర్కిల్ అధికారులు అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని, అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకుని ఎవరు ఫిర్యాదు చేసినా చేయక పోయినా వెంటనే ఆ నిర్మాణదారునికి నోటీసులు పంపించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే నిర్మాణదారులతో ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం కొంతమంది దళారులు అదే పనిగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బంది కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. మున్సిపల్ సిబ్బందికి సరైన ఆదేశాలు జారీచేసి ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, ప్రజానాట్య మండలి అధ్యక్షులు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోకి జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ నినాదం



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలో పార్టీ అధ్యక్షులు నవీన్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా శాకిర్ అధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాము గౌడ్, మైసిగారి శ్రీనివాస్, కావలి గణేశ్, యాద య్య, మల్లేశ్, నరసింహ, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్, ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అక్బర్, సీనియర్ నాయకులు జక్కుల మల్లేశ్, ఆకుల ప్రవీణ్, పరశురాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్‌లో :** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచన మేరకు మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ బస్టాండ్ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పిం చి పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్య లు దేశ సమాజం క్షమించదన్నా రు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాహీం, స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, సిఎల్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## నేడు కొడంగల్‌కు సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొడంగల్ :** నేడు కొడంగల్ కు సిఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పేదల పెన్నిది రెండవ తిరుమల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సాయంత్రం 4 గంటలకు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముస్లింల పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకని సాయంత్రం 6 గంటలకు రాఘవేంద్ర పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గోనడం జరుగుతుందని తెలిపారు. సిఎం రాకతో కొడంగల్‌లో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో బాగంగానే జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డిలు ముందస్తుగా కొడంగల్‌లో పర్యటించి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఒసి అందజేత

**ప్రజాపక్షం/తాండూరు:** అనారోగ్యం తో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న తాండూరు పట్టణానికి చెందిన క్వారినిసా బేగం కుటుంబ సభ్యులకు రూ2,25000 లకు సంబంధించిన ఎల్ఓసిని తాండూరు ఎంఎల్ఏ బుయ్యాని మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో పెద్దేముల్ మాజీ జడ్‌పిటిసి దారాసింగ్‌లు ఉన్నారు.




## రేషన్ షాప్ డీలర్స్ అధ్యక్షులు, కార్యదర్శులతో అదనపు కలెక్టర్ ప్రత్యేక సమావేశం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలోని రేషన్ డీలర్స్ అధ్యక్షులతో, కార్యదర్శులతో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్‌డిఓ వాసుచంద్రతో కలిసి ఎప్రిల్ నుంచి సన్నబియ్యం వస్తున్న సందర్భంగా డీలర్స్‌కు అవగాహన కల్పించారు. ఈ నెల 30న ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జిల్లాలో బియ్యం పంఫిణి చేయడం జరుగుతుందని అన్నారు. పంపిణీదారులు సన్నబియంకు బదు దోడ్డు బియ్యం పంపిణీ చేస్తే డీలర్స్‌పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు.

## ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డిని కలిసిన టిస్కాబ్ ఎండి కృష్ణారావు

**ప్రజాపక్షం/తాండూరు:** తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు (టిస్కాబ్) మేనిజింగ్ డైరక్టర్ వై కృష్ణారావు తాండూరు ఎంఎల్ఏ బుయ్యాని మనహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. టిస్కాబ్ నూతన ఎండిగా వై కృష్ణారావు బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం కోకాపేట్‌లోని తాండూరు ఎంఎల్ఏ బుయ్యాని మనోహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



## యువకుడు మృతి

**ప్రజాపక్షం/పరిగి:** వికారాబాద్ నియోజకవర్గంలోని దారూర్ మండల మోమిన్‌కలాన్ గ్రామనికి చెందన మహ్మద్ ఫయజ్ తన స్నేహితుడు రాజేందర్‌రెడ్డితో కలిసి పనిమీద పరిగి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సందర్భంగా లక్నాపూర్ ప్రాజెక్టుకు స్నాన ం చేసుకోవడానికి వెళ్లారు. మెట్లపై నుండి నీటిలో డ్రైవ్ చేస్తూ దూకి చాల సేపు పైకి రాలేదని ఫయజ్ తండ్రికి ఫోన్ చేసి తెలిపారు. శుక్రవరం నాడు గ్రామస్తుల సహాయంతో గాలించగా మృతిదేహం లభ్యం అయిందని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు పంచానమా అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### సన్న బియ్యం పంపిణీ

## జిల్లా యంత్రాంగం సిద్ధం

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు ఉగాది పండుగ నుండి తెల్ల రేషన్ కార్డుల వారికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా యంత్రాంగం సిద్దమైంది. జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరా శాఖ మేనేజర్ ఎల్ సుగుణాబాయి, గోడౌన్ ఇన్‌చార్జిలు, స్టేజి1,2 కాంట్రాక్టర్లు, రేషన్ దుకాణాల డీలర్లు, హమాలీలతో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. స్టేజి22 ట్రాన్స్‌పోర్టు ద్వారా సకాలంలో సన్న బియ్యం రేషన్ దుకాణాలకు తరలించాలని అదనపు కలెక్టర్ గోదాం ఇన్‌చార్జిలకు ఆదేశాలు జారీ చేసారు. స్టేజి2 ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌కు అదనంగా వాహనాలు అమర్చాలని, తూకంలో ఏలాంటి తేడా లేకుండా లబ్దిదారులకు సన్న బియ్యం అందించాలని రేషన్ దుకాణాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలీలు సమయ పాలన పాటించి సన్న బియ్యం స్టేజి 2 ద్వారా 30వ తేదీలోగా రేషన్ దుకాణాల వారికి అందేలా చూడాలన్నారు. లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు.



## పేదలకు సిఎంఆర్ పథకం వరం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**ప్రజాపక్షం/నవాబ్ పేట్ :** ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుంది. ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సిఎం రేవంత్ రెడ్డి సహృదయంతో బాధితుల కోసం సిఎం సహాయ నిధులు విడుదల చేయటం ఆనందదాయకమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 11,64,000/ (రూపాయలు పదకొండులక్షల అరవైనాలుగువేలు) విలువ గల 30 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని తెలియజేశారు. పేదలకు సీఎంఆర్ పథకం వరం లాంటిదని, సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులైన పేదలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, డైరెక్టర్స్ యండి ఖదీర్, నర్సింహా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లింగం, తలారి కుమార్, నాయకులు నాగిరెడ్డి, రాములు, అనంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ కాప్రా సమితికి ఈశ్వరయ్య విరాళం

**ప్రజాపక్షం/కాప్రా :** ఎన్ఎఫ్‌సిలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఏఐటియుసి కార్మిక విభాగానికి చెందిన కామ్రేడ్ ఈశ్వరయ్య తన పదవీ విరమణ సందర్భంగా సిపిఐ కాప్రా సమితికి రూ.20 వేలు విరాళంగా అందించారు. ఈసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ సమక్షంలో దామోదర్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ ఏఐటియుసి నేతగా ఈశ్వరయ్య కార్మిక వర్గ సమస్యలపై ఎనలేని సేవలందించాని, భవిష్యత్తులో పదవీ విరమన అనంతరం ఆయన ప్రజా పోరాటాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, సిపిఐ నియోజకవర్గ నేతలు నారా నర్సింహ, ఎన్ఎఫ్‌సి విశ్రాంత ఉద్యోగి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు వేయించిన ఎంఐఎం పార్టీ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ మున్సిపల్ లోని 23వ వార్డులో రంజాన్ మాసం వస్తున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ సొంత డబ్బులతో వీధి లైట్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రంజాన్ రాకముందు మున్సిపల్ కమిషనర్‌కు వీధి లైట్లు ఏర్పాటు చేయమని కోరినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నే సోంత నిధులతో 50 వీధి లైట్లు ఏర్పాటు చేయించాను అని తెలిపారు. రంజాన్ సందర్భంగా ఈద్‌గల వద్ద జేసిబితో శుభ్రం చేయించాడం జరిగింది అని అన్నారు. అధికారులు స్పందిచకపోవడంతోనే లైట్లు పెట్టించడం జరిగింది అన్నారు.

## లిఫ్ట్ ఇచ్చి మెడలో గొలుసు చోరీ

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** లిఫ్ట్ ఇచ్చి తన ఇంటి దగ్గర దిగబెడతానని నమ్మించి వృద్ధురాలిని బైక్‌పై ఎక్కించుకుని మార్గమధ్యంలో బంగారు గొలుసుతో పరారైన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర మండలం దర్మవరం గ్రామానికి చెందిన వరలక్ష్మి (80) వృద్ధురాలు దేవరయాంజాల్‌లో పెన్షన్ డబ్బులు తీసుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో దొంగల మైసమ్మ వద్ద బస్సు కోసం ఎదురు చూస్తుంది. గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి వరలక్ష్మి ని ఇంటి వద్ద దింపుతానని నమ్మించి బైక్‌పై ఎక్కించుకున్నాడు. కొంతదూరం వెళ్లిన తర్వాత తనకు ఒకరు డబ్బులు ఇచ్చేది ఉందని బైక్‌ను పక్కన ఆపాడు. వరలక్ష్మి కి అనుమానం రావడంతో కాలినడకన వెళ్తుండగా వెనకాల నుంచి వచ్చి ఆమె మెడలో ఉన్న 16 గ్రాముల బంగారు గొలుసును దోచుకుని పరారయ్యాడు. దీంతో వృద్దురాలు వరలక్ష్మి లబోదిబోమంటు బోరున విలపించింది. స్థానికుల సహాయంతో శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



